# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



సంపుటి :12 సంచిక :263 ఆదివారం 03-5-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## పాంచజన్యంతో..
# వస్తున్నాం

**ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగాలు మా టార్గెట్**

- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- రేవంత్‌ను ఇంటికి సాగనంపడమే ప్రథమ లక్ష్యం
- టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత

**ఉద్యమకారులకు లక్ష ఉద్యోగాలు ఇస్తాం**



హైదరాబాద్,
తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. -మిగతా 2 లో



## రీపోలింగ్ లోనూ
# భారీగా ఓటింగ్

- బారులు తీరి ఓటేసిన జనం
- 90శాతం పోలింగ్ నమోదు

కోల్‌కతా,
పశ్చిమబెంగాల్ సౌత్ 24 పరగణాల జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 15 బూత్‌లలో శనివారంనాడు రీపోలింగ్ ముగిసింది. మగ్రహాట్ పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గం లోని 11 పోలింగ్ స్టేషన్లు, డైమండ్ హార్బర్‌లోని 4 పోలింగ్ స్టేషన్లలో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలతో ముగిసింది. 90 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికార వర్గాలు తెలిపాయి. కాగా, ఉదయం 11 గంటల -మిగతా 2 లో

## ట్రాఫిక్ ఉల్లంఘనులపై
# కఠిన చర్యలు

- ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్‌సేఫ్టీ బ్యూరోతో దిశానిర్దేశం
- నాలుగు కమిషనరేట్ల ట్రాఫిక్ డీసీపీలతో డీజీపీ ఆనంద్ సమావేశం



హైదరాబాద్,
రాష్ట్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను నియంత్రించడానికి ఆ విభాగం ఉన్నతాధికారులు సమన్వయంతో పని చేయాలనీ, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నూతన డీజీపీ సి.వి ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. శనివారం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, ఫ్యూచర్‌సిటీలకు చెందిన ట్రాఫిక్ డీసీపీలతో డీజీపీ కీలక సమావేశం నిర్వహించారు. ఔటర్‌రింగ్‌రోడ్డుపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు -మిగతా 2 లో

# నైరుతి వచ్చేస్తోంది!

**ఈ నెలలోనే రుతుపవనాల పలకరింత**

- 14 నుంచి 16 తేదీల మధ్యలోనే అండమాన్ నికోబార్‌కు రాక
- నెలాఖరులో ఇబ్బడిముబ్బడిగా వానలు
- ఇక మేలో పగటి పూటే కాదు, రాత్రిపూట ఉష్ణోగ్రతలు ఎక్కువే
- రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు

న్యూఢిల్లీ,
వేసవి భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందే పలకరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. సాధారణంగా మే నెల చివరి -మిగతా 2 లో






# బంగాల్‌లో కౌంటింగ్ కు రెడీ

- ఓట్ల లెక్కింపు కోసం సర్వం సిద్ధం
- అడిషనల్ కౌంటింగ్, పోలీస్ అబ్జర్వర్ల నియామకం
- బంగాల్ లో 77 మంది పోలీసు అబ్జర్వర్లు
- పారదర్శకంగా బంగాల్ ఓట్ల లెక్కింపు జరపడం కోసమేనన్న ఈసీ

కోల్‌కతా :
బంగాల్ లో మే 4న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ కీలక చర్యలు చేపట్టింది. బంగాల్ లో ఉన్న కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసేందుకు, శాంతి భద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 165 మంది అదనపు కౌంటింగ్ అబ్జర్వర్లను, 77 మంది పోలీసు అబ్జర్వర్లను నియమించినట్లు ఈసీ శనివారం తెలిపింది. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా జరిగేలా చూడడమే లక్ష్యంగా ఈ అదనపు అబ్జర్వర్లను నియమించినట్లు ఈసీ స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాస్వామ్య ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 20బీ కింద తమకు సంక్రమించిన అధికారాలను -మిగతా 2 లో



## మేమున్నాం..
# ఆదుకుంటాం

**ఓఆర్ఆర్ ప్రమాద కుటుంబాలకు కేటీఆర్ భరోసా**

- రోడ్డు ప్రమాదంలో ఆరుగురు సిరిసిల్ల వాసులు మృతి
- ఉస్మానియా హాస్పిటల్ కు వెళ్లిన కేటీఆర్
- మృతదేహాలకు నివాళి.. బాధిత కుటుంబానికి పరామర్శ

హైదరాబాద్,
హైదరాబాద్ లోని శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళు లర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా -మిగతా 2 లో

## ఉద్యోగుల డిమాండ్లకు
# సీఎం ఓకే

**నాలుగు అంశాలపై ఉద్యోగ సంఘాలకు స్పష్టతనిచ్చిన రేవంత్ రెడ్డి**

- పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీకి ఆదేశం
- రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని భరోసా
- జూన్ 1 లోగా ఆరోగ్య భద్రత కార్డులను ఉద్యోగులకు అందిస్తామని హామీ
- గుర్తింపు సంఘాలు తరుచూ భేటీ అయి సమస్యలపై సర్కారుకు తెలపాలి
- ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం... మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాదని భరోసా
- సీఎం ఇచ్చిన హామీతో హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగులు

**వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ. 6 వేల కోట్లు చెల్లిస్తాం**

హైదరాబాద్,-
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు, డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ, ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నేతలతో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా శాసన మండలిలో పనిచేస్తున్న 13,100 మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. అలాగే చాలా కాలంగా పెండింగ్‌లో -మిగతా 2 లో









## నెట్‌వర్క్ లేకపోయినా
# ఎమర్జెన్సీ అలర్ట్

- స్మార్ట్ ఫోన్లకు వచ్చిన మెసేజ్ లక్ష్యం ఇదే
- కమ్యూనికేషన్ కోసం భారత్ సొంత టెక్నాలజీ
- భారీ విపత్తుల సమయంలో అలర్ట్ చేయడమే లక్ష్యం

న్యూఢిల్లీ
భారత్ సొంత టెక్నాలజీతో విపత్తు హెచ్చరికల వ్యవస్థలను సిద్ధం చేస్తోంది. శనివారం జరిగిన ఈ పరీక్షల్లో భాగంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది మొబైల్ ఫోన్లు ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మారుమోగాయి. అసలు ఈ వ్యవస్థ ఎందుకు అవసరం? ఎలా పని చేస్తుంది? అనే వివరాలు తెలుసుకుందాం. శనివారం 11 గంటలకు చాలా మంది మొబైల్ వినియోగదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వారి ఫోన్లకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా పెద్ద శబ్దంతో కూడిన బీప్ లు, వైబ్రేషన్లతో కూడిన సందేశం వచ్చింది. ఫోన్ స్క్రీన్‌పై అత్యవసర సేవల అలర్ట్ అని ఇంగ్లీష్, తెలుగులో హెచ్చరికలు కనిపించాయి. అయితే ఇది చూసి భయపడాల్సిన పని లేదు. భారత్ ప్రభుత్వం తన కొత్త ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను ప్రయోగాత్మకంగా -మిగతా 2 లో

**పశ్చిమాసియా, ఐరోపాలు ముక్కలయ్యేవి.. బీ2 బాంబర్లతో అడ్డుకున్నా**


2 లో

# వచ్చే 4 రోజులు వానలు


- మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం
- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ
- రాష్ట్రంలో తగ్గుముఖం పట్టిన పగటి ఉష్ణోగ్రతలు



హైదరాబాద్
రాష్ట్రంలో ఆదివారం నుంచి బుధవారం వరకు చాలా జిల్లాల్లో మోస్తరు వర్షం, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న వెదర్ రిపోర్టులో వెల్లడించారు. -మిగతా 2 లో

# హర్మూజ్‌కు కొత్త నియమాలు

- ప్రకటించిన ఇరాన్
- అమెరికా దిగ్బంధనం కొనసాగించడంపై కఠిన నిర్ణయం



టెహ్రాన్
హర్మూజ్ జలసంధిపై ఇరాన్ ఎన్ని విజ్ఞప్తులు చేసినా అమెరికా తన నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తుంది. దీంతో ఇరాన్ కఠిన నిర్ణయం తీసుకుంది. కీలక సముద్ర మార్గమైన హర్మూజ్‌పై కొత్త నియమాలు అమలు చేస్తామని శనివారం ప్రకటించింది. దీంతో హర్మూజ్ విషయంలో -మిగతా 2 లో

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# బంగాల్‌లో కౌంటింగ్ కు రెడీ

మొదటి తరువాయి




ఉపయోగించి ఈ నియామకాలు చేపట్టినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అబ్జర్వర్లు డెప్యుటేషన్ పద్ధతిలో తమ నియంత్రణ, పర్యవేక్షణలో పనిచేస్తారని ఈసీ పేర్కొంది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న 165 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కౌంటింగ్ అబ్జర్వర్లకు సాయం చేసేందుకు ఈ అదనపు అధికారులను నియమించినట్లు పోల్ ప్యానల్ వివరించింది. "పోలీసు అబ్జర్వర్లు తమకు కేటాయించిన నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీసు అబ్జర్వర్లు ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ హాల్ లోకి ప్రవేశించరు. వీరు కౌంటింగ్ అబ్జర్వర్లతో, లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే ఇతర ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తారు" అని ఈసీ స్పష్టం చేసింది.

గుర్తింపు కార్డులు మస్ట్

ఇక రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఓ), కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, వారి ఏజెంట్ల కోసం గుర్తింపు కార్డులను ఐటిబిఎస్ లోని ప్రత్యేక మాడ్యూల్ ద్వారా ఆర్‌ఓ జారీ చేస్తారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. రిటర్నింగ్ అధికారులు జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో ఐడీ ఉంటేనే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని, లేకుండా లోపలకు వెళ్లడం కుదరదని స్పష్టం చేసింది. కౌంటింగ్ అబ్జర్వర్, రిటర్నింగ్ ఆఫీసర్ మినహా మరిలెవరూ కౌంటింగ్ హాల్ లోపలికి మొబైల్ ఫోన్ తీసుకోవడానికి అనుమతి లేదని ఈసీ తేల్చిచెప్పింది. "కంట్రోల్ యూనిట్ లో కౌంటింగ్ సూపర్ వైజర్ లు లెక్కింపు ఫలితాలు ఉండే ఫామ్ 17సీ-పార్ట్ ×× సిద్ధం చేస్తారు. కౌంటింగ్ ఏజెంట్లకు వాటిని చూపిస్తారు. కౌంటింగ్ ఏజెంట్లు కోరుకుంటే ఈ ప్రక్రియను మళ్లీ పునరావృతం చేస్తారు. ప్రతి టేబుల్ వద్ద ఉండే మైక్రో-అబ్జర్వర్లు కూడా కంట్రోల్ యూనిట్ డిస్ ప్లేలో కనిపించే ఫలితాలను వేరుగా నోట్ చేసుకుంటారు. వారు క్రాస్ వెరిఫికేషన్ కోసం ప్రతి రౌండ్ వివరాల్లో ఆ వివరాలను కౌంటింగ్ అబ్జర్వర్లకు అందజేస్తారు" అని ఈసీ పేర్కొంది.

టీఎంసీ బెదిరింపులు- ప్రజల నిరసనలు

బంగాల్ లో ఓట్ల లెక్కింపు తర్వాత తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ దక్షిణ 24 పరగణా జిల్లా ఫాల్టాలో శనివారం వందలాది మంది గ్రామస్థులు నిరసన చేపట్టారు. ఆ ప్రాంతంలో టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణహాని ఉందని వారు ఆరోపించారు. నిరసనకారులలో అధిక శాతం మహిళలు పాల్గొన్నారు. వారు బీజేపీ జెండాలను పట్టుకుని హాసీమ్ నగర్ గ్రామంలో రహదారిని దిగ్బంధించారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత తమపై దాడులు చేస్తామని టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ సన్నిహితుడు, స్థానిక పంచాయతీ ప్రధాన్ ఇసాఫిల్ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీనితో సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భారీ బలగాలతో ఆ ప్రాంతాన్ని సందర్శించి, ప్రజలకు తగు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ మహిళా మోర్చాకు చెందిన ఫాతిమా బీబీ మాట్లాడుతూ, "ఇసాఫిల్, అతని అనుచరులు ఏప్రిల్ 30 నుంచి మా ప్రాంతానికి వచ్చి, మే 5 నుంచి రక్తపాతం జరుగుతుందని మమ్మల్ని బెదిరిస్తున్నారు. అందుకే మా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బలగాలు కొనసాగాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు.

# ఉద్యోగుల డిమాండ్లకు సీఎం ఓకే

మొదటి తరువాయి

ఉన్న పీఆర్సీ అమలు, హెల్త్ కార్డుల జారీ వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఎంను కోరారు. రెండేళ్లలో రాష్ట్రంలో 67,760 ఉద్యోగ నియామకాలు ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే తొలి నిర్ణయం తీసుకున్నామని, ప్రతి నెలా ఒకటో తేదీకే జీతాలు అందేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు సీఎం వివరించారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని సీఎం పేర్కొన్నారు. వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల కోసం రూ. 6 వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనకు ఉపశమనం లభించే అవకాశం ఉంది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పీఆర్సీ అంశంపై తక్షణమే నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు సీఎం వెల్లడించారు. ఆ నివేదిక ఆధారంగా పీఆర్సీపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఉద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ముఖ్యంగా పీఆర్సీ, హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి అంశాలపై స్పష్టమైన హామీలు రావడంతో ఉద్యోగ సంఘాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసిన ఉద్యోగ సంఘాల నేతల్లో మాం జగదీష్, ఏలూరి శ్రీనివాస రావు, బీ. శ్యామ్, చావ రవి, ముజీబ్ హుస్సేనీ, తదితరులు ఉన్నారు.

# పాంచజన్యంతో.. వస్తున్నాం

మొదటి తరువాయి

ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు.

ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చువుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

# రీపోలింగ్ లోనూ భారీగా ఓటింగ్

మొదటి తరువాయి

వరకూ ఎలాంటి ఘటనలు జరగనప్పటికీ ఆ తర్వాత సౌత్ 24 పరగణాల జిల్లాలోని ఫాల్టాలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా టీఎంసీ కార్యకర్తలు ఓటర్లను అడ్డుకున్నట్టు బీజేపీ కార్యకర్తలు ఆరోపించగా, ఓటింగ్ పక్రియకు బీజేపీ కార్యకర్తలు అడ్డుపడుతున్నట్టు టీఎంసీ కార్యకర్తలు ఆరోపించారు. దీనికితోడు, ఫాల్టాలో స్థానికులు ఆందోళన బాటపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. టీఎంసీ గూండాలు తమను బెదిరిస్తున్నారని, కేంద్ర బలగాలైన సీఏపీఎఫ్‌ను మోహరించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు రోడ్లపైకి వద్ద ఆందోళనలకు దిగారు. అధికారులు వెంటనే స్పందించడంలో సీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్ దళాలను మోహరించారు. టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారని, వారు గెలిస్తే తమ ఇళ్లు తగులబెడతారని, రక్తపాతం తప్పదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారీగా బలగాలను మోహరించినా టీఎంసీ గూండాల హింస, ఆందోళనకు ఆగడం లేదని బీజేపీ ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లోని ఒక స్ట్రాం÷-రగ్‌రూమ్‌ను అనుమతి లేకుండా కొందరు తెరిచారని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుందని, స్థానికులను బెదిరించిన టీఎంసీ గూండాలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించిందని అధికారులు చెప్పారు.

# హార్మ్యూజ్‌కు కొత్త నియమాలు

మొదటి తరువాయి

ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. తాజా పరిణామం ప్రపంచ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపనుందని అంతర్జాతీయ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) నౌకాదళం.. తమ తీర ప్రాంతం సుమారు రెండు వేల కిలోమీటర్ల వరకు నియంత్రణను కట్టుదిట్టం చేస్తామని తెలిపింది. ఈ ప్రాంతాన్ని 'ప్రాంతీయ భద్రత, అభివృద్ధికి కేంద్రం'గా మార్చుతామని ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇటు అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై అమలు చేస్తున్న నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "ఫిబ్రవరి 27కు ముందు ఉన్నట్టుగా స్వేచ్ఛాయుత నావిగేషన్‌ను పునరుద్ధరించేంతవరకు ఈ చర్యలు ఆగవు" అని ఆయన స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనులపై కఠిన చర్యలు

మొదటి తరువాయి

మరణాల సంఖ్య కూడా పెరుగుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం సీరియస్‌గా ఉన్నారనీ, ఈ ప్రమాదాలను నివారించడానికి పోలీసులు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని సీఎం ఆదేశించినట్టు ఆనంద్ తెలిపారు. ఓఆర్‌ఆర్‌లపై వాహనాలు నిలిపి ఉంచడాన్ని వెంటనే గమనించి వాటిని అక్కడి నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నగరంలో ఏదేనీ చిన్న రోడ్డు ప్రమాదం జరిగినా.. విపరీతంగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతున్నదనీ, ఆ విషయమై తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంటనే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని డీజీపీ సూచించారు. ముఖ్యంగా డ్రంకెన్ డ్రైవర్స్‌పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలనీ, రోడ్డుపై తాగి డ్రైవింగ్ చేస్తే తమకు ఇబ్బందులు ఎదురవుతాయనే భావనను వారిలో కలిగించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను ఉల్లంఘించేవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీటు బెల్టులను పెట్టుకోవడంపై నిశితంగా దృష్టిని సారించి అమలు చేయాలని ఆయన కోరారు. హైదరాబాద్‌తో సహా నాలుగు కమిషనరేట్ల ట్రాఫిక్ డీసీపీలు రెండు నెలలకోసారి సమావేశమవుతూ ట్రాఫిక్ సమస్యపై ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి ఎప్పటికప్పుడు కార్యాచరణను రూపొందించుకొని అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నాలుగు కమిషనరేట్ల ట్రాఫిక్ డీసీపీలు చందనాదీప్తి, రాహుల్ హెగ్డే, కాజోల్, రాహుల్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వచ్చే 4 రోజులు వానలు

మొదటి తరువాయి

ఆదివారం, సోమ వారాల్లో కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయి. ఈ మేరకు ఆ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఐదో తేదీన మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఆరో తేదీన నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ రెండు రోజుల పాటు మిగతా అన్ని జిల్లాల్లోనూ పలు ప్రాంతాల్లో వర్షం పడొచ్చు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 28 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశాలున్నాయి. శనివారం రాష్ట్రంలో ఎండలు కాస్త తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ చాలా జిల్లాల్లో 40 డిగ్రీలకుపైనే పగటి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

# నైరుతి వచ్చేస్తోంది!

మొదటి తరువాయి



వారంలో వచ్చే రుతుపవనాలు, ఈసారి మే 14 నుంచి 16 తేదీల మధ్యలోనే అండమాన్ నికోబార్ దీవులను తాకనున్నాయని వెల్లడించింది. మే నెలలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణాది, పశ్చిమ భారతంలో కుండపోత వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, ఈశాన్య, తూర్పు మధ్య భారతంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావొచ్చని చెప్పింది.

రాత్రిపూట కూడా తప్పని సెగలు

వర్షాల సూచన ఉన్నప్పటికీ, ఎండల తీవ్రత విషయంలో ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మే నెలలో పగటి ఉష్ణోగ్రతలే కాకుండా, రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా ఉండనున్నాయని పేర్కొంది. దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణంగా లేదా అంతకంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి తీరప్రాంత రాష్ట్రాల్లో వాతావరణం భిన్నంగా ఉండనుంది. సముద్రం నుంచి వచ్చే తేమతో కూడిన గాలుల వల్ల ఉష్ణోగ్రతలు తక్కువగా అనిపించినా, ఉక్కపోత విపరీతంగా ఉంటుందని తెలిపింది. రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.

# నెట్‌వర్క్ లేకపోయినా ఎమర్జెన్సీ అలర్ట్

మొదటి తరువాయి

పరీక్షించడంలో భాగంగానే ఈ సందేశాలను పంపింది.

కమ్యూనికేషన్ కోసం..

మొబైల్ ఫోన్లకు వచ్చిన ఆ సందేశం ఇలా ఉంది. "భారత్ తన పౌరుల కోసం తక్షణ విపత్తు హెచ్చరిక సేవలను అందించేందుకు స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి సెల్ బ్రాడ్ కాస్ట్‌ను ప్రారంభించింది. అప్రమత్తమైన పౌరులే సురక్షితమైన దేశానికి ఆధారం. ఈ సందేశం అందిన తర్వాత ప్రజలు ఎటువంటి చర్య తీసుకోవాల్సిన పని లేదు. ఇది కేవలం భారత్ ప్రభుత్వం పంపిన పరీక్ష సందేశం మాత్రమే". ఈ పని భారత్ ప్రభుత్వంలోని రెండు కీలక విభాగాలు సమన్వయం చేసుకుంటున్నాయి. టెలికమ్యూనికేషన్ల శాఖ టెక్నాలజీ సహకారం, మొబైల్ నెట్‌వర్క్‌ల ద్వారా సందేశాల పంపిణీ బాధ్యతను చూస్తుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ విపత్తు నిర్వహణలో భాగంగా పౌరుల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ రెండు విభాగాలు కలిపి దేశవ్యాప్తంగా మొబైల్ ఆధారిత విపత్తు కమ్యూనికేషన్ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాయి.

విపత్తుల సమయంలో అలర్ట్..

గతంలో సునామీలు, తుపాన్లు, భూకంపాలు వచ్చినప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేయడానికి రేడియోలు, టీవీ లేదా సాధారణ ఎస్ఎంఎస్‌పై ఆధారపడాల్సి వచ్చేది. అయితే, విపత్తు సమయంలో నెట్‌వర్క్ జామ్ కావడం లేదా సమాచారం అందడంలో జాప్యం వల్ల ప్రాణ నష్టం ఎక్కువగా ఉండేది. ఈ వ్యవస్థతో సెకనుల వ్యవధిలోనే కోట్ల మందికి ఏక కాలంలో సమాచారాన్ని చేరవేయవచ్చు. సాధారణ ఎస్ఎంఎస్‌ల వలె కాకుండా, ఇది సెల్ బ్రాడ్ కాస్ట్ టెక్నాలజీపై పని చేస్తుంది. దీని వల్ల నెట్‌వర్క్ రద్దీగా ఉన్నా సందేశం నేరుగా ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.

తుపాన్లు, వరదలు, సునామీ వంటి విపత్తులు వచ్చేటప్పుడు ప్రజలను ముందుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లమని హెచ్చరించడానికి ఇది అద్భుతంగా పని చేస్తుంది. ఇది పూర్తిగా భారతీయ టెక్నాలజీతో తయారు చేశారు. దీని వల్ల భద్రత, నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. ఈ వ్యవస్థ సెల్ బ్రాడ్ కాస్ట్ అనే టెక్నాలజీ ఉపయోగిస్తారు. మీరు ఇంటర్నెట్ ఆన్‌లో ఉంచకపోయినా మెసేజ్ వస్తుంది. ఫోన్ సైలెంట్ మోడ్‌లో ఉన్నా కూడా ఎమర్జెన్సీ అలర్ట్ వస్తుంది. ఇది టెలికాం టవర్ల ద్వారా నిర్ణీత ప్రాంతాల్లోని మొబైల్ ఫోన్లన్నింటికీ ఏక కాలంలో సిగ్నల్ పంపుతుంది.

# మేమున్నాం.. ఆదుకుంటాం

మొదటి తరువాయి

ఉంటామని భరోసా ఇచ్చారు.

వేసవి సెలవులని..

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్ నగర్ కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్ సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్ కు వెళ్లారు.

దైవదర్శనం చేసుకుని వస్తూ..

శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్ఆర్ పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కుని నుజ్జునుజ్జయింది. అక్కడిక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుజ్జయిన మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ఈ ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాత పడ్డారు. కోడం తేజశ్రీ (శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు.

# పశ్చిమాసియా, ఐరోపాలు ముక్కలయ్యేవి.. బీ2 బాంబర్లతో అడ్డుకున్నా : ట్రంప్

**న్యూఢిల్లీ,**

ఇరాన్‌పై యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. బీ2 బాంబర్లతో ఆ దేశంపై దాడి చేసి..అది అణ్వాయుధాన్ని తయారు చేయకుండా అడ్డుకొన్నామని అన్నారు. ఒకవేళ తాను అలా చేయకుంటే..పశ్చిమాసియా, ఐరోపా దేశాలు ముక్కలైపోయి ఉండేవని వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలో మాట్లాడుతూ ఇరాన్ నాయకత్వం కూడా బలహీనపడిందని పేర్కొన్నారు. దీంతో ఆ దేశ సైనిక సామర్థ్యం గణనీయంగా క్షీణించిందని తమ సైనిక చర్యతో నాశనమైందని తెలిపారు.

-మిగతా 2

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# వాణిజ్య గ్యాస్ ధరల పెంపు "మే డే కానుక

## ఎన్నికల అవసరం తీరాక ప్రజలకు వెన్నుపోటు పొడిచిన బీజేపీ ప్రభుత్వం

ఎన్నికలు ముగిసిన వెంటనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.993 పెరిగింది. ఈ ఒక్క పెంపు చిన్న, మధ్య తరగతి వ్యాపారాలను ఊపిరాడకుండా చేస్తుందనడంలో సందేహం లేదు. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర హైదరాబాద్లో రూ.3,315కు, ఢిల్లీలో రూ.3,071కు చేరుకుందంటే... హోటల్, రెస్టారెంట్, బేకరీ, ధాబా యజమానులు ఎలా భరించగలరు? వారు మిగిలిన ఖర్చులు పెంచక తప్పదు. చివరికి ఆ భారం మనం తినే చపాతీ, టీ, స్నాక్స్ పై పడుతుంది. అదీ కాకుండా, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మరో దశలో ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు సైగ చేస్తున్నాయి. **ఇలా ఎందుకు జరుగుతోంది?**

ప్రపంచ పరిస్థితుల నెపం వెనుక సత్యం?

పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు నౌకల దిగ్బంధనం, కొరత... ఇవి కారణాలుగా పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సమర్థించుకుంటున్నారు. నిజమే - అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరిగాయి, సరఫరా గొలుసులో అంతరాయాలు ఏర్పడ్డాయి. కానీ ప్రశ్న ఒక్కటే: ఎన్నికలకు ముందు ఈ పరిస్థితులు లేవా? ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు వాణిజ్య సిలిండర్ ధర రూ.1,380 పెరిగింది - అంటే మూడు నెలల్లో 81 శాతం పెరుగుదల. ఎన్నికలు జరుగుతున్న రోజుల్లో ఎందుకు ఒక్క రూపాయి పెంచలేదు? ఆ కాలంలో అంతర్జాతీయ ధరలు తగ్గాయా? లేదా ఎన్నికల కోడ్ కారణంగా వేచి చూశారా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

**రాజకీయ ప్రతిచర్యలు - కేవలం విమర్శలా, లోతైన ఆందోళనా?**

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి "సామాన్యుడి నడ్డి విరిచింది" అంటూ ధ్వజమెత్తారు. 30-35 శాతం ఒక్కసారిగా పెంచడం దుర్మార్గమన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడుతూ - ఎన్నికలు అయిపోగానే ధరలు పెంచడం మోడీకి అలవాటైపోయిందని విమర్శించారు. రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ - టీ స్టాల్స్, ధాబాలు, బేకరీలు, స్వీట్ షాపులు అన్నీ తీవ్రంగా ప్రభావితమవుతాయని, చివరకు మీ ఆహార ఖర్చు పెరుగుతుందని హెచ్చరించారు.

ఇది కేవలం విపక్షాల రాజకీయ విమర్శలా అనిపించినా, వాస్తవ పరిణామాలను పరిశీలిస్తే ఇందులో నిజం ఉంది. 2023లో కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్ ఎన్నికల ముందు కేంద్రం ధరలు తగ్గించిందా లేదా అదుపులో ఉంచిందా? ప్రతిసారీ ఎన్నికల తర్వాత ధరలు పెంచడం ఒక నమూనాగా, కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వానికి ఒక అలవాటుగా మారింది.



**ఆర్థిక ప్రభావం - సంఖ్యలు చెప్పే కథ**

ఒక్క వాణిజ్య సిలిండర్ రూ.3,315 అంటే ఏమిటి? ఒక చిన్న హోటల్ నెలకు 5-6 సిలిండర్లు వాడుతుంది. అంటే నెలకు దాదాపు రూ.20,000 అదనపు ఖర్చు. ఆ మొత్తం హోటల్ యజమాని భరించలేడు. అతను తన మెనూలో ప్రతి ఐటెమ్ కు రూ.5-10 పెంచక తప్పదు. రోజువారీ టీ తాగే కార్మికుడు, క్యాంటీన్ లో భోజనం చేసే విద్యార్థి, చిన్న చిన్న ధాబాలపై ఆధారపడే లక్షలాది మంది... అందరిపై ఈ భారం పడుతుంది.

మరో గణాంకం చూడండి: 2022 జనవరిలో ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర సుమారు రూ.1,700 ఉండేది. ఇప్పుడు రూ.3,071. రెండేళ్లలో దాదాపు 80 శాతం పెరిగింది. గృహ అవసరాలకు వాడే 14.2 కిలోల సిలిండర్ ధరపైనా ఈ ప్రభావం చూపడం ఖాయం. ఎందుకంటే ప్రభుత్వం గృహ సిలిండర్లకు సబ్సిడీ ఇస్తోంది గానీ, వాణిజ్య సిలిండర్లపై ఎలాంటి సబ్సిడీ లేదు. ఈ పెంపు వల్ల సబ్సిడీ లేని వాటిపై పూర్తి భారం ప్రజలపై పడింది.

**ప్రభుత్వ వర్గాల వాదన-ఎంతవరకు నిజం?**

ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ కు 90 డాలర్ల దాటి ఉంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా అశాంతి, ఒపెక్ దేశాల ఉత్పత్తి తగ్గింపు... వీటన్నిటి వల్ల నిజంగా ఇంధన ధరలు పెరగాల్సిన అవసరం ఉంది. కానీ భారత్ వంటి దిగుమతి దేశంలో, అంతర్జాతీయ ధరలను దేశీయ ధరలతో ప్రత్యక్షంగా ముడిపెట్టడం సరైనదేనా? ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్, సెస్ , ఫ్రైట్ ఛార్జీల ద్వారా అధిక ఆదాయం సంపాదిస్తుంది.అయినా... పెరిగిన ఇంధన ధరలపై కూడా ఇదే రేటు వసూలు చేస్తే, అది మరింత భారం అవుతుంది.

ప్రభుత్వం చేయాల్సింది ఏమిటంటే - పెరిగిన అంతర్జాతీయ ధరలను ఎదుర్కోవడానికి సబ్సిడీలు పెంచడం, లేదా ఎక్సైజ్ డ్యూటీని తగ్గించడం. కానీ రెండూ చేయడం లేదు. బదులుగా, పూర్తి భారం ప్రజలపైకి నెట్టారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గినప్పుడు, రష్యా నుంచి చౌకగా లక్షల బ్యారెల్ల ఆయిల్ దిగుమతి చేసుకున్నప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం తగ్గించకుండా లక్షల కోట్ల లాభాలు దండుకుంది. ఇప్పుడు అంతర్జాతీయగా క్రూడాయిల్ ధరలు పెరిగాయి అని చెప్పడంలో అర్థంపర్థం లేదు.

**రాబోయే రోజులు-మరింత కఠినమా?**

ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి - నాలుగేళ్లుగా రిటైల్ ధరలు సవరించలేదు, అయినా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఇంతకాలం లాభాలు దండుకున్నాయి) అప్పుడు ఆ లక్షల కోట్ల లాభాలు ఎటు పోయాయి ఇప్పుడు నష్టాలు పెరిగాయి కాబట్టి పెట్రోల్, డీజిల్ ధరల పెంపును తోసిపుచ్చలేం అంటున్నారు. అంటే రానున్న రోజుల్లో ఇంకా ధరలు పెరిగే అవకాశం ఉంది. గృహ సిలిండర్ సబ్సిడీని కూడా తగ్గించవచ్చు. ఈ పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్న వ్యాపారాలు, మధ్య తరగతి కుటుంబాలు వారి బడ్జెట్లను తిరిగి అంచనా వేసుకోవాలి.

**చివరి మాట:**

ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచడం ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం కాదు. రాహుల్ గాంధీ చెప్పినట్లు ప్రజలను ముందే హెచ్చరించడం ఒక విధంగా మంచిదే, కానీ ఆ హెచ్చరికలను సవాల్ గా తీసుకుని, ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు రావాలి. ప్రభుత్వం సహజ వాయువు వినియోగాన్ని పెంచడం, సౌర ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, స్థానిక ఇంధన వనరులను వృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. లేదంటే, వచ్చే ఎన్నికలలో ప్రజలు వారి నిర్ణయాలకు ఘాటుగానే సమాధానం చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే ప్రజల నడ్డి విరిచే ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో స్థానం ఉండదు.

**- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

# పరిగి మున్సిపాలిటీలో నాలుగు కో-ఆప్షన్ స్థానాలు కాంగ్రెస్ కైవసం

**జర్నలిస్ట్ డైరీ పరిగి, మే 02:**
పరిగి మున్సిపాలిటీలో శనివారం జరిగిన కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. మొత్తం నాలుగు స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా కైవసం చేసుకుంది. పార్టీ కౌన్సిలర్లందరూ ఏకాభిప్రాయంతో సభ్యులను ఎన్నుకోవడం జరిగింది .మైనార్టీ విభాగం నుండీ అక్బర్ హుస్సేన్,క్రిస్టియన్ మైనారిటీ నుండీ కమల ఆనంద్ జనరల్ (ఎక్స్ అఫీషియో) నుండీ ఆనం ఆంజనేయులు,సీనియర్ సిటిజన్ (ఎక్స్ అఫీషియో) నుండి ఫిరంగి పద్మ, ఎన్నికయ్యారు

ఈ ఎన్నికల ప్రక్రియకు ఎక్స్ అఫీషియో సభ్యునిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధిలో కో-ఆప్షన్ సభ్యుల సలహాలు, సూచనలు ఎంతో కీలకమని, అందరి సహకారంతో పరిగి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ ప్రసన్న కమల్, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.అసలు



కో-ఆప్షన్ సభ్యులు అంటే ఎవరు? ఎందుకు ఎన్నుకుంటారు?

మున్సిపాలిటీలలో ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన కౌన్సిలర్లతో పాటు, పాలనలో ప్రత్యేక అనుభవం ఉన్న వ్యక్తులను కో-ఆప్షన్ సభ్యులుగాఎన్నుకుంటారు. వీరు ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన కౌన్సిలర్లు మరియు ఎక్స్ అఫీషియో సభ్యులు (ఎమ్మెల్యే, ఎంపీ వంటి వారు) కలిసి వీరిని ఎన్నుకుంటారు.

**ఎందుకు ఎన్నుకుంటారు?:**

మున్సిపల్ పరిధిలో ఉండే మైనారిటీలు, సామాజిక సేవకులు లేదా పాలనాపరమైన అనుభవం ఉన్నవారి సేవలను వినియోగించుకోవడానికి మున్సిపల్ చట్టం అనుగుణంగా ఎన్నుకోబడతారు మున్సిపాలిటీలో అన్ని వర్గాలకు (ముఖ్యంగా మైనారిటీలకు, మహిళలకు, పెద్దలకు) ప్రాతినిధ్యం కల్పించడం మరియు అభివృద్ధి పనుల్లో సలహా సూచనలు ఇస్తూ పరిపాలన విభాగంలో, కీలక పాత్రగా నిలుస్తారు,వీరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొనవచ్చు, చర్చల్లో తమ అభిప్రాయాలను తెలపవచ్చు. మున్సిపాలిటీ నిర్ణయాల్లో వీరు కీలక సలహాదారులుగా వ్యవహరిస్తారు.ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగంలో సామాన్యులను భాగస్వాములను చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది. వివిధ స్థాయిల్లో జరిగే నిర్ణయాత్మక ప్రక్రియలో ప్రజలు పాలుపంచుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది. అభివృద్ధి పథకాల అమలులో పౌరుల చురుకైన పాత్ర పరిపాలనను మరింత చేరువ చేస్తుంది.

# నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

**జర్నలిస్ట్ డైరీ వికారాబాద్, మే 04:**
వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగడిలో గల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల (TGSWR) పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికల)లో ఏర్పాటు చేసిన నీట్ (NEET) పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్,దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదివారం సంయుక్తంగా సందర్శించారు.పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన కనీస వసతులు, తాగునీరు, మరియు ఇతర సౌకర్యాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గారు మాట్లాడుతూ:పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 అమలులో ఉందని పేర్కొన్నారు.



అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ: విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలి. పరీక్షా నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.అనీ తెలిపారు పరీక్షా కేంద్రం పరిసరాల్లో అపరిచిత వ్యక్తులు తిరగరాదని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని అధికారులు ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ పర్యటనలో ఇతర శాఖల అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

### పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
### రెవెన్యూ సిబ్బందికి అదనపు కలెక్టర్ వెంకటాచారి ఆదేశం



**జర్నలిస్ట్ డైరీ పరిగి, మే 02:**
పరిగి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను, రికార్డు గదులను వారు నిశితంగా పరిశీలించారు.అనంతరం వారు సిబ్బందితో మాట్లాడుతూ. మండలంలో పెండింగ్లో ఉన్న వివిధ రెవెన్యూ దరఖాస్తులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ సిబ్బంది అందరూ విధిగా కార్యాలయ సమయపాలన పాటించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదు.అనీ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి తహశీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ విజయేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) దివ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సుల్తాన్పూర్లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి




**జర్నలిస్ట్ డైరీ పరిగి, మే 2:**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు శనివారం పరిగి మునిసిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్లో డిసిఎంఎస్ (ఐజమీా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి కొనుగోలు ప్రక్రియపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తోందని, ఎక్కడా జాప్యం జరగకుండా చూస్తున్నామని తెలిపారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.



# కొడంగల్ మండల్ టాపర్గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రవస్తి

### కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా ఘన సన్మానం



**కొడంగల్ జర్నలిస్ట్ డైరీ మే 02:-**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పదవ తరగతి ఫలితాల్లో కొడంగల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గుర్రాల ప్రవస్తి 565 మార్కులు సాధించి మండల్ టాపర్గా నిలిచింది.పట్టణంలోని గాంధీనగర్కు చెందిన ప్రవస్తి సాధించిన ఈ ఘనతపై మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం నాడు విద్యార్థినిని తన నివాసానికి పిలిపించుకొని వార్డు కాలనీవాసుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆమెకు ఆర్థిక సహాయం అందజేసి అభినందనలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని ప్రవస్తి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విద్యార్థిని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.'

జర్నలిస్ట్ డైరీ తెలుగు దినపత్రిక

# ప్రణాళికాబద్ధంగా పంట కొనుగోలు

## - బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ విమర్శలు



**ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్టుల డైరీ**

బోథ్, తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోళ్లను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ రైతులకు పారదర్శకంగా చెల్లింపులు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు. బోథ్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన, భారత రాష్ట్ర సమితి పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఆరోపణలు చేస్తున్నారని, రైతులపై వారికి నిజమైన చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంది, శనగలు, మొక్కజొన్న, వరి, జొన్నల కొనుగోళ్లను పక్కా ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తోందని, అలాగే చెల్లింపులు కూడా పారదర్శకంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు లేదా అగ్నిప్రమాదాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనిపై ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా, రాజకీయ ఉనికి కోసం కొంతమంది నాయకులు రైతులను రోడ్లపైకి తీసుకువస్తున్నారని, ప్రస్తుతం రైతులు పంట కోత మరియు శుద్ధి పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు. మార్కెట్ యార్డుల్లో మొక్కజొన్న కొనుగోళ్లు కొనసాగుతున్నప్పటికీ, చిన్నచిన్న ఆందోళనలతో ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అయితే ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మాజీ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

# 41 ఏళ్ల నిష్కళంక సేవలు అభినందనీయం

## - ఎస్ఐ గోపాల్ పదవీ విరమణలో ఎస్పీ స్నేహ మెహ్రా





**జర్నలిస్ట్ డైరీ వికారాబాద్ మే 02**

పోలీస్ శాఖలో 41 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించిన డిఎస్‌బి (ఊాదీ) సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోపాల్ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. నాలుగు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో పనిచేసిన గోపాల్ ప్రయాణం యువ అధికారులకు ఆదర్శమని ఎస్పీ కొనియాడారు. ఎస్పీ గోపాల్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన శేష జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఖాజా మోహినొద్దీన్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, పలువురు ఎస్ఐలు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొని గోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పనితి రును ప్రసంశించిన కేటీఆర్





**జర్నలిస్ట్ డైరీ పరిగి మే 02**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాపరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పనితీరుపై కేటీఆర్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించినట్లు పార్టీ నాయకులు తెలిపారు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ, పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ . ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి విజయాలు అందించినందుకు మహేష్ రెడ్డిని, ఇతర నేతలను ఆయన అభినందించినట్లు తెలిపారు

# తెలంగాణ పునర్నిర్మాణ సంకల్పం: కాంగ్రెస్ చీకటి పాలనపై తెలంగాణ ఆత్మగౌరవ యుద్ధం!



తెలంగాణ నేడు ఒక చారిత్రాత్మక సంధి కాలంలో ఉంది. పదేళ్ల పాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన ఒక ప్రగతిశీల రాష్ట్రం, నేడు కాంగ్రెస్ చీకటి పాలనలో దిశానిర్దేశం కోల్పోయి కొట్టుమిట్టాడుతోంది. ఇతిహాస కాలంలో ధర్మాన్ని రక్షించడానికి కృష్ణార్జునులు ఎలాగైతే ఏకమయ్యారో, నేడు తెలంగాణ అస్తిత్వాన్ని, అభివృద్ధిని కాపాడటానికి కేసీఆర్ గారి మార్గనిర్దేశనంలో కేటీఆర్, హరీష్ రావు గారు కృష్ణార్జునుల్లా కదంతొక్కుతున్నారు. మొన్నటి ప్లీనరీలో పార్టీ అనుబంధ కమిటీలను రద్దు చేసి, గ్రామ స్థాయి నుండి నూతన సభ్యత్వ నమోదు ద్వారా పార్టీని పునర్నిర్మించాలని తీసుకున్న నిర్ణయం ఒక మాస్టర్ స్ట్రోక్. క్షేత్రస్థాయిలో పార్టీని పునరుత్తేజితం చేస్తూ, శ్రేణుల్లో కొత్త రక్తాన్ని నింపుతూ పునశ్చేతనం నింపడం ద్వారా రాబోయే రాజకీయ కురుక్షేత్ర యుద్ధానికి గులాబీ సైన్యం వ్యూహాత్మకంగా సిద్ధమవుతోంది. రాజకీయాల్లో స్థాయిని బట్టి విమర్శలు, పోలికలు ఉండాలి. ఇటీవల సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తుల పేర్లతో నినాదాలు చేస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర నిర్మాణం కోసం దశాబ్దాల పాటు పోరాడిన కేసీఆర్ గారి అపార దార్శనికత ముందు ఏ ఒక్కరూ సరితూగరు. కేసీఆర్ గారి వ్యక్తిత్వం, ఆయన మేధస్సు, ఆయన పాలనా దక్షత, అపార దార్శనికత సముద్రమంత లోతైనది, ఆకాశమంత విశాలమైనది.

ఆ హిమాలయ శిఖరమంతటి మేధస్సు ముందు, నేటి నాయకుల ఆలోచనలు వట్టి నీటి బుడగల్లాంటివే."

"తెలంగాణ కోసం దశాబ్దాల పాటు పోరాడి, రాష్ట్రాన్ని నిర్మించిన కేసీఆర్ గారి అనుభవశాలిత్వం ఒక మహావృక్షం అయితే, ఇప్పుడు పదవుల కోసం పాకులాడే నేతలు ఆ చెట్టు కింద మొలిచిన గడ్డిపోచలతో సమానం."అందుకే ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకోవడం కంటే, ప్రజలను వంచిస్తున్న ఆ 'కాంగ్రెస్' వ్యవస్థనే పారద్రోలాలన్న లక్ష్యంతో, ఇకపై " కాంగ్రెస్ పోవాలి – కేసీఆర్ రావాలి" అనే నినాదమే తెలంగాణ గల్లీగల్లీలో మారుమోగాలి. ఇది ఒక వ్యక్తిపై పోరాటం కాదు, తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటున్న ఒక వినాశకర సిద్ధాంతంపై జరుగుతున్న యుద్ధం.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజా వంచనను పతాక స్థాయికి తీసుకెళ్లింది. ముఖ్యమంత్రి భాషలో కనిపిస్తున్న వికృత ధోరణి, సంస్కారహీనమైన మాటలు, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం లేని తీరు రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ' ఆరు గ్యారంటీలు' అమలులో పూర్తిగా విఫలమైంది. గతంలో పచ్చని పొలాలతో కళకళలాడిన తెలంగాణ నేడు సాగునీరు అందక, కరెంటు కోతలతో అంధకారంలోకి నెట్టబడింది. రైతన్నలు రుణమాఫీ కాక, రైతు బంధు అందక ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం మాత్రం 'హైడ్రా' వంటి అనాలోచిత నిర్ణయాలతో పేద, మధ్యతరగతి ప్రజల గూడు చెరిపేస్తూ అరాచకాలను సృష్టిస్తోంది. మూసీ పునరుజ్జీవం పేరుతో వేల కోట్ల దోపిడీకి తెరలేపుతూ, సామాన్యుల జీవితాలను రోడ్డున పడేయడం కాంగ్రెస్ రాక్షస పాలనకు పరాకాష్ట. ఈ కష్టకాలంలో గులాబీ నాయకత్వం ప్రజలకు కొండంత అండగా నిలిచింది. అధికార గర్వంతో కాంగ్రెస్ చేస్తున్న వికృత క్రీడలను, అక్రమ కేసులను భయపడకుండా ఎదుర్కొని, జైలు గోడల మధ్య కూడా తెలంగాణ నినాదాన్ని వినిపించిన బిఆర్ఎస్ నాయకుల ధైర్యం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం. కేసీఆర్ గారి పాలనలో సంక్షేమం మరియు అభివృద్ధి ఒకే రథానికి రెండు చక్రాల్లా సాగాయి. కానీ నేడు శాంతిభద్రతలు క్షీణించాయి, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి వెళ్లే పరిస్థితి నెలకొంది. గతంలో కోవిడ్ వంటి ప్రపంచ స్థాయి విపత్తు వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది, ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైనా, కేసీఆర్ గారు ఎన్నడూ అభివృద్ధి విషయంలో రాజీ పడలేదు. ఆనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర గౌరవం ఇతరుల ముందు నవ్వులపాలు కాకూడదనే ఉద్దేశంతో ఉద్యోగుల జీతాల విషయంలో జిల్లాకి ఒక రోజు చొప్పున ఇచ్చుకుంటూ వెళ్లడం వెనుక ఒక తండ్రి లాంటి బాధ్యత ఉంది. బాగా బ్రతికిన ఒక కుటుంబం ప్రకృతి వైపరీత్యం వల్ల రోడ్డున పడితే, ఆ కుటుంబం తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఎలాగైతే ఎవరి దగ్గరా చేయి చాపకుండా కలిసికట్టుగా సమస్యలను పంచుకుంటుందో, కేసీఆర్ గారు కూడా రాష్ట్ర హితం కోసమే ఆనాడు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగుల నుండి మేధావుల వరకు అందరికీ నేటి ఆర్థిక పరిస్థితి తెలుసు. రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ రెండున్నర సంవత్సరాలుగా అందక అనేక మంది చనిపోయారు. కోర్టుతో మొట్టికాయలు వేయించుకున్న పరిస్థితి నేడు కనపడుతుంది. ఆనాడు ఇంట్లో పిల్లలు తండ్రి దగ్గర మారాం చేసినట్లుగా ఉద్యోగులు కొంత ఆవేదన చెందినా, ఆనాడు కేసీఆర్ గారు పడ్డ తపన రాష్ట్ర ఆత్మగౌరవం కోసమేనని నేడు వస్తున్న కరెంటు కష్టాలు చూస్తుంటే అర్థమవుతోంది.

లికాంగ్రెస్ వంచనపై అబద్ధాల కోటలు కూలే వేళ..

కేసీఆర్ పునరాగమనం అనివార్యం!లి పాలమూరు–రంగారెడ్డి వంటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తూ, కాళేశ్వరంపై విషం చిమ్ముతూ తెలంగాణ భవిష్యత్తును కాంగ్రెస్ పణంగా పెడుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల నుండి రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టాలంటే కేసీఆర్ గారి అనుభవం, దార్శనికత అత్యవసరం. "కాంగ్రెస్ పోవాలి – కేసీఆర్ రావాలి" అనే నినాదంతో ప్రతి గులాబీ సైనికుడు కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధం కావాలి. నిరంతర విద్యుత్, ఇంటింటికీ నీరు, రైతు సంక్షేమం మరియు పటిష్టమైన ఆర్థిక భవిష్యత్తు కోసం తెలంగాణ సమాజం మళ్ళీ మన ఇంటి పెద్దాయన కేసీఆర్ వెంటే నడవాలి. రాబోయే ఎన్నికలు తెలంగాణ అస్తిత్వానికి, వినాశనానికి మధ్య జరుగుతున్న పోరాటం.

అధికారం కోసం అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్ నైజమైతే.. అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించడం కేసీఆర్ గారి నైజం. ఇప్పుడు కావాల్సింది హామీల వర్షం కాదు.. అనుభవజ్ఞుడైన నాయకుడి పాలన!"ప్రజాక్షేత్రమే సాక్షిగా.. వంచనపై పోరాడి, తెలంగాణను మళ్ళీ ప్రగతి పథంలో నడిపించే నాయకుడిగా కేసీఆర్ గారు మరోసారి విజయకేతనం ఎగురవేస్తారు!"

సత్యమే జయిస్తుంది.. తెలంగాణ మళ్ళీ కేసీఆర్ గారి నాయకత్వంలోనే వికసిస్తుంది!"

ధర్మం వైపు ఉన్న కేసీఆర్ గారి అజేయ విజయమే తెలంగాణ భవిష్యత్తుకు భరోసా!"

–తాళ్లూరి జీవన్ కుమార్–
ఖమ్మం జిల్లా బి.ఆర్.యస్ నాయకులు.
9848219848

# శేరిలింగంపల్లిలో రూ. 4.70 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 02 (జర్నలిస్ట్ డైరీ) :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ మరియు లక్ష్మీ నగర్ కాలనీలలో రూ. 1 కోటి 49 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం మియాపూర్ డివిజన్ పరిదిలోని మయూరి నగర్ మరియు లక్ష్మీ నగర్ కాలనీల లో రూ. 1 కోటి 49 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాల్వ నిర్మాణం, వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివ శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన , అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు, వరద నీటి కాల్వ, ఓపెన్ జిమ్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత , సుఖవంతమైన , మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చెప్పడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని , అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని , మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, మియాపూర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు. పార్క్ లను అన్ని రంగాలలో సుందరికరించి,అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో ,అన్ని రకాల మౌళిక వసతులతో సుందరికరించి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకువస్తామని, రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో థీమ్ పార్క్ లను మరియు ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని , ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని తెలిపారు 1.) మయూరి నగర్ కాలనీలో 126.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు 2 . లక్ష్మీ నగర్ కాలనీ లో రూ. 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# ప్రగతి ప్రణాళిక 99 రోజుల
# కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్న గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 02 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో నిర్వహించిన ప్రజాపాలన - ప్రగతి సమావేశం శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, డీసీ లు సేవా ఇస్లావత్, శశిరేఖ, చాముండేశ్వరి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం అని తెలియచేసారు.

**ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం.**

ఆ ఉద్దేశంతోనే "ప్రజాపాలన - ప్రగతిప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు, వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని ఉద్దేశ్యంతో కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు.

మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, ?500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా చూడలని ఇది మన అందరి బాధ్యత అని గాంధీ తెలియచేసారు."తెలంగాణ రైజింగ్ -- 2047" విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్, ప్యూర్, రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. ఈ 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం అని , ప్రతి ఒక్కరు బాగస్వామ్యులు కావాలని తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేల కృషి చేస్తాం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఒక మినీ ఇండియా అని , అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని,మహిళల కోసం త్వరలోనే ఎల్లమ్మబండ లో మహిళ పెట్రల్ బంక్ ను ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది అని , మహిళ భవనం నిర్మించుకుంటామని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలని , అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి అభివృద్ధి ఫలాలు ప్రజలందరికి అందేలా చూడలని తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చేసుకుంటున్నామని, అన్ని రకాల మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నామని, రోడ్ల విస్తరణ చేపడుతున్నామని, అన్ని రంగాలలో నియోజవర్గం ను అభివృద్ధి చేస్తున్నామని ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## కూకట్పల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన మయాంక్ సింగ్ కు శుభాకాంక్షలు తెలిపిన గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 02 (జర్నలిస్ట్ డైరీ) :** కూకట్పల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా మయాంక్ సింగ్ ఐఏఎస్ కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ సర్కిల్ మరియు మాదాపూర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ గారి తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని ,



అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని తెలియచేసారు.మియాపూర్ చౌరస్తా నుండి గండి మైసమ్మ వరకు గల ప్రధాన రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మియాపూర్ చౌరస్తా నుండి రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని , రోడ్డు విస్తరణ కై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగినది. టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు ఎచ్ఎండిఏ అధికారులు సమన్వయంతో పని చేయాలని, రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియచేసారు. రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని , వరద ముంపు సమస్య పరిష్కారానికై ,శాశ్వత దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలోపోయిన నాలల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలందరికి అందుబాటులోకి తీసుకురావలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలాని, వరద ముంపు సమస్య కలగకుండా చూడలని, పనులలో వేగం పెంచేలా చూడలని తెలియచేసారు. అదేవిధంగా చెరువుల సుందరికరణలో భాగంగా గుర్రపు డెక్కను తొలగించాలని, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించాలని, చెరువుల సుందరీ కరణ పనులలో వేగం పెంచాలని, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని తెలియచేసారు.దీని పై జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

## వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



**కొడంగల్ జర్నలిస్ట్ డైరీ మే 02:-** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ రైతాంగానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కొడంగల్ మండల తహసీల్దార్‌కు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తుందా అని రైతులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు.కేంద్రాల ఏర్పాటులో జాప్యం జరిగితే అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ధాన్యం రాశులు నెలల తరబడి మార్కెట్ కేంద్రాల్లోనే నిల్వ ఉండటం వల్ల రైతులకు రవాణా కిరాయిలు భారమవుతున్నాయని మరోవైపు ధాన్యం రంగు మారుతుందనే సాకుతో రైస్ మిల్లు యజమాన్యాలు తరుగు పేరుతో కోతలు విధిస్తూ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు.అధికార యంత్రాంగం తక్షణమే చొరవ చూపి గన్నీ బ్యాగుల కొరతను నివారించాలని లారీల సౌకర్యం కల్పించడంతో పాటు మార్కెట్లలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు ఎండలు తీవ్రంగా ఉన్నా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడటం దురదృష్టకరమన్నారు.వరి ధాన్యం కొనుగోలులో తరుగు పేరుతో అక్రమాలకు పాల్పడితే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సాయప్ప, హుస్సేన్,రాజు నాయక్, పాండు నాయక్,పవన్,రాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి ప్రజా పాలనలో గ్రామాల పట్టణాల అభివృద్యే లక్ష్యం.

**షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.**
**ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి.అతివేగం ప్రమాదానికి కారణం. ఆ రోడ్డు ప్రమాదంలో మనం కూడా ఉండవచ్చు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి**
**అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి.**
**షాద్ నగర్ లో ప్రజా పాలన కార్యక్రమంలో అధికారుల అవగాహన..**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 02 (జర్నలిస్ట్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా షాద్ నియోజకవర్గ పరిధిలోనీ వివిధ గ్రామాల,మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఏయే మండలాలకు ఏఏ శాఖ ద్వారా లబ్ధిదారులకు ఎన్ని నిధులు చేకూరయో అనే అంశంపై 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమాన్ని షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఆర్డిఓ సరిత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని విద్య వైద్యం తో పాటు రైతులకు రైతు భరోసా రైతు బీమా అవసరమైన రైతన్నకు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తున్నామని అన్నారు. విద్యా వైద్యానికి పెద్ద పీఠ వేస్తున్నామని గురుకులాల్లో, పాఠశాలలో, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నామని గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో నిరుపేదల ఆడపిల్లలకు పెళ్లి కానుకగా సహాయం అందిస్తున్నామన్నారు.

**ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.**

అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి.

నేటి సమాజంలో రకరకాల వ్యాధులు వస్తున్నాయని ముఖ్యంగా మహిళలు గతంలో రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధి బారినపడి తీవ్ర ఇబ్బందులు పడ్డారని నేడు రకరకాల వ్యాధులు దరిచేరే అవకాశం ఉందని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు అదేవిధంగా అతివేగం ప్రమాదానికి కారణం అవుతుందని ఆ రోడ్డు ప్రమాదంలో మనం కూడా ఉండవచ్చని కాబట్టి ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాలను నడపాలని సూచించారు.సైబర్ క్రైమ్ బారిన పడి ఎంతో మంది మోసపోతున్నారని తమ ఆధార్, ఓటిపి, గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పకూడదని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించారు .స్టాల్స్ లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు ఫ్రూట్స్ న్యాచురల్ గా తయారు చేసిన షర్బతులాంటిది పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఓ స్టాల్లో ఓ హ్యాండ్ బ్యాగును కలెక్టర్ కిరణ్మయి కొనుగోలు చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వాం,వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి ,షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ సునీత, మండల విద్యాధికారి మనోహర్ , ఫరూఖ్ నగర్ మండల తాహసిల్దార్ నాగయ్య, ఎంపీడీవో బన్సీలాల్ అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొడంగల్ లో తండాల అభివృద్ధికి ప్రాధాన్యత

### - రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**కొడంగల్ జర్నలిస్ట్ డైరీ మే 02:-** కొడంగల్ లో ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు,కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ శనివారం నాడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.పోచమ్మ తండా నుండి మైసమ్మ తండా వరకు రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు తండాల మధ్య రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కొడంగల్ జర్నలిస్ట్ డైరీ మే 02:-**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం దేవరపస్లాబాద్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి అని దేవరపస్లాబాద్ గ్రామ సర్పంచ్ కూడా రాజు సూచించారు.శనివారం మండలంలోని దేవర్ ఫసల్వాద్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరలకు దళాలకు విక్రయించి నష్టపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్,మార్కెట్ కమిటీ సభ్యులు కోటం రాములు,సేవ్య నాయక్, నర్సిములు,సర్పంచ్ లు సేన్యానాయక్,వెంకటరెడ్డి,కుంద్రు నర్సిములు,పాండు,మోహన్ నాయక్ శమప్ప,పిఏసియస్ సిబ్బంది,మల్లికార్జున, ఇస్మాయిల్,వెంకటేష్ తదితరులు ఉన్నారు

## టీఎన్జీవో తాలూకా అధ్యక్షుడు జక్కుల శ్రీనివాసును అభినందించిన సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 02 (జర్నలిస్ట్ డైరీ) :** టీఎన్జీవో షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడిగా ఎన్నికైన హెల్త్ ఎడ్యుకేటర్ జక్కుల శ్రీనివాసులకు సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల సాయిబాబా కాలనీలోని శివాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ అధ్యక్షత వహించగా, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి గ్రామ శ్రీనివాసులు సమగ్రంగా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమ ప్రారంభంలో అతిథులను ఆహ్వానించి, అనంతరం జక్కుల శ్రీనివాసులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, జక్కుల శ్రీనివాసులు తాలూకా అధ్యక్ష పదవికి అర్హుడని, ఆయనకు ఉన్న సేవాభావం, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు ఆయనను ఈ స్థాయికి చేర్చాయని కొనియాడారు.



ముఖ్యంగా సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ, శ్రీనివాసులు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు చేరువయ్యారని, ఉద్యోగులతో పాటు సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఏ. ఆంజనేయులు గౌడ్, మాజీ అధ్యక్షులు బోర్వెల్ శ్రీరాములు గౌడ్, అమర్నాథ్ రెడ్డి, నాట్కో చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది బెన్నూరి చంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు 26వ వార్డు కౌన్సిలర్ బి శివ, రామిరెడ్డి, డీసీఎం సుధాకర్ రెడ్డి, ఐటి రాజేష్ కుమార్, గుంటి రమేష్, మందారం నరసింహులు, రిటైర్డ్ ఆర్టీసీ బాలస్వామి, రమణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, క్యాషియర్ శ్రీశైలం, పోలీస్ రవి, విష్ణు, సతీష్, కుమార్, అజయ్, బోల్ట్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమానికి ప్రతిస్పందించిన జక్కుల శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్ని విభాగాల ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ, ముఖ్యంగా కాలనీ వాసులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.చివరగా ప్రధాన కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు సభకు వందన సమర్పణ గావించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.'

## చిల్కానగర్, బీరప్ప గడ్డ డివిజన్లోని ఉద్యానవనాలకు మహర్దశ...

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత.....



**నాగారం, మే 2:-(జర్నలిస్ట్ డైరీ)**
బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర నగర్ కాలనీ ఉద్యానవనాల లో అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీత శనివారం పర్యవేక్షించారు.
బాలాజీ ఎన్క్లేవ్, రాఘవేంద్ర నగర్ కాలనీలో ఉద్యానవనాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ఆమె అడిగి తెలుసుకున్నారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు కూడా అయిన బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పనుల పురోగతిని తెలుసుకుని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అమె అధికారులను కోరారు. బాలాజీ ఎన్క్లేవ్, రాఘవేంద్ర నగర్ కాలనీల మధ్యలో ఉన్న ఉద్యానవనంలో వాకింగ్ ట్రాక్, బెంచీలు, పూల మొక్కలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలుపుతూ వీటితో పాటు ఈ ఉద్యానవనాని కి సీనియర్ సిటిజన్స్ ఉద్యానవనం గా నామకరణ చేసి ఇందులో సీనియర్ సిటిజన్స్ కు క్యారమ్స్ , చెస్, లాంటి ఇండోర్ గేమ్స్ ఆడుకునే విధంగా నూతన బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చిన్నపిల్లలకు ఆట పరికరాలను కూడా ఏర్పాటు చేస్తామని , ముఖ్యంగా మహిళలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయమని కాలనీ మహిళలు కోరడం జరిగిందని వాటిని కూడా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ ఉద్యానవనం మధ్యలో గజబోను ఏర్పాటు చేస్తామని తెలిపారు.
అదేవిధంగా ఆర్టికల్చర్ సిబ్బందితో మాట్లాడుతూ పనులను త్వరత గతిన పూర్తి అయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వచ్చే వారంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ ఉద్యానవనాన్ని ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జగన్, కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రమణ గుప్తా, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







**జర్నలిస్ట్ డైరీ వికారాబాద్: మే 02**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకూ చేరాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం "99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"ను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌అన్నారు. శనివారం వికారాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. గత పదేళ్లలో వికారాబాద్ నియోజకవర్గంలో ఒక్క కొత్త రోడ్డు వేయలేదని, కానీ తాము అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలోనే 600 కోట్ల రూపాయలతో రహదారులు, ప్రతి గ్రామంలో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేయించామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల అప్పుల వల్ల రాష్ట్రం వందేళ్లు వెనక్కి వెళ్లిందని, నెలకు రూ. 6,500 కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అప్పులు లేకపోయి ఉంటే ఇప్పటికే తులం బంగారం, రూ. 2,500 నగదు బదిలీ వంటి హామీలు నెరవేర్చేవారమని, త్వరలోనే వాటిని కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితి, రుణమాఫీ వంటి హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.70 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో 15 లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను భారీగా పెంచామని వివరించారు.ఈ ఏడాది నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా , 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఉదయం అల్పాహార పథకం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు ప్రకటించారు.వికారాబాద్‌లో రూ. 200 కోట్లతో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని, మర్పల్లిలో పబ్లిక్ స్కూల్ మంజూరైందని తెలిపారు. ప్రజాప్రతి నిధులందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్పీకర్ పిలుపునిచ్చారు. "గత ప్రభుత్వం రూపాయి పని చేసి పది రూపాయల ప్రచారం చేసుకుంటే.. మేము వంద రూపాయల పని చేసి రూపాయి ప్రచారం కూడా చేసుకోవడం లేదు" అని పేర్కొంటూ, ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని సర్పంచ్‌లకు, కౌన్సిలర్లకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, జెడ్పీ సీఈఓ సుదీర్, ఏఎంసీ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విజయ ట్రామా కేర్ సెంటర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం....



**నాగారం, మే 2:-(జర్నలిస్ట్ డైరీ)**
చెరియాల్ ఎక్స్ రోడ్ సమీపంలో విజయ ట్రామా కేర్ సెంటర్ ఎదుట తమ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు.
ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టీ ధర్మేందర్, ఉప సర్పంచ్ జి తిరుమలరెడ్డి, ఇంకా కే కృష్ణ యాదవ్,
ఎస్ శ్రీనివాస్ గౌడ్,ఎస్ హన్మంత్ రెడ్డి,ఎం రాజు,గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఎండకాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం, దాహం తీర్చడం మరియు ప్రజలను హైడ్రేట్‌గా ఉంచడం. ఇది ప్రయాణికులు, కార్మికులు మరియు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.విజయ ట్రామా కేర్ సెంటర్ ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్య సేవలకు ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. సమాజానికి సేవ చేయడం మా లక్ష్యం అనే నినాదంతో ఈ చలివేంద్రం ప్రారంభించబడిందని కేర్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## పరిగి ప్రగతి ప్రస్థానం.. రూ. 50,125 కోట్లతో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక!





**జర్నలిస్ట్ డైరీ పరిగి మే :02**
పరిగి నియోజకవర్గాన్ని తెలంగాణ లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' సదస్సులో భారీ ప్రాజెక్టుల వెల్లడి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, రీజినల్ రింగ్ రోడ్లే కీలకం తెలంగాణ లోనే పరిగి నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేలా, రాబోయే రోజుల్లో రూ. 50,125 కోట్ల భారీ వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పతెలిపారు శనివారం పరిగిలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**మౌలిక వసతులే ధ్యేయంగా**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత రైతుల దశాబ్దాల కల అయిన కే.పీ. లక్ష్మీదేవిపల్లి ఇరిగేషన్ రిజర్వాయర్ కోసం రూ. 10,000 కోట్లు వెచ్చించనున్నట్లు, దీనికి సంబంధించి భూసేకరణపై ముఖ్యమంత్రి సానుకూల హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

**కీలక ప్రాజెక్టుల వివరాలు**
రూ. 25,000 కోట్లతో పరిగి, పూడూర్ మీదుగా రీజినల్ రింగ్ రోడ్, పనులు,రూ. 3,600 కోట్లతో పరిగి-వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్, రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ. 27 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం.
పూడూర్‌లో రూ. 3,100 కోట్లతో నిర్మాణంలో ఉన్న నావీ రాడార్ స్టేషన్.పరిగి మున్సిపాలిటీకి రూ. 67 కోట్లు, సుల్తాన్‌పూర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు.
రూ. 900 కోట్లతో 400 ఖ.ఎ సబ్‌స్టేషన్ మరియు 16 కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు. పూర్తి చేస్తామని చెప్పారు ప్రజా ప్రతినిధిగా నేను ఎప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటానని . ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా 6 గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేస్తూ, ప్రతి పైసా ప్రజల ప్రయోజనం కోసం ఖర్చు చేసేలా చూస్తామని తెలిపారు .99 రోజుల కార్యాచరణ విజయవంతం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, వెంకటాచారి, పరిగి తాసిల్దార్ వెంకటేశ్వర్లు, డిపిఓ,లు ఖుస్రా, పీూఖా లు, పరిగి నియోజకవర్గ ప్రభుత్వ కార్యాలయ ఆఫీసర్లు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# అప్రమత్తతతో "సైబర్ క్రైమ్" ను అడ్డుకోగలం

-ఈ వారం సైబర్ క్రైమ్ లో 18 ఫిర్యాదులు నమోదు.
ఆర్థిక నేరాలలో గంటలోపు 1930 కి సంప్రదించాలి.
-యువత, మహిళలు, ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు అన్ని రంగాల వారిని చేస్తున్న సైబర్ నేరగాళ్లు.
-జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, ఏఐ మెసేజ్ వీడియో ఫ్రాడ్, హనీ ట్రాప్, ప్రస్తుతం మనీలాండరింగ్ అంటూ మోసాలు.
-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.




**ఆదిలాబాద్ జిల్లా:-జర్నలిస్ట్ డైరీ**
దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల ప్రజలు అప్రమత్తతతో ఉంటూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆర్థిక నేరాలు జరిగిన సందర్భంలోనైనా వెంటనే 1930కు సంప్రదించి సహాయం పొందవచ్చును తెలిపారు. ఆర్థిక నేరాలలో "గోల్డెన్ హవర్" ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న సొమ్ము తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలను నిరుద్యోగులను, యువకులను అత్యాశ చూపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో ప్రజలు సైబర్ నేరగాల ఉచ్చులో పడుతున్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని వారి మాటలను నమ్మవద్దని తెలిపారు.
ప్రస్తుత సమాజంలో జాబ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, బిజినెస్ లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, హనీ ట్రాప్, మనీలాండరింగ్ అంటూ ప్రజలను అక్షరాస్యత లేని వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని వారి మాటలను నమ్మవద్దని, ఎలాంటి సందేహాల కైనా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

**జిల్లాలో నమోదైన పలు సైబర్ నేరాల కు సంబంధించిన వివరాలు**

-జైనథ్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద సోషల్ మీడియాలో స్క్రిప్ట్ రాయడం పై ఉద్యోగం అంటూ బాధితుని వద్ద 6000 రూపాయలను మోసం చేయడం జరిగింది.
-ఉట్నూరు మండలంలో ఒక బాధితుని వద్ద ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని 1,95 వేల రూపాయలను మోసం చేయడం జరిగింది.
-ఇచ్చోడ మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ ఏపీకె ఫైల్స్ ద్వారా ఫోన్ లోని డాటా చోరీకి గురి అయ్యి బాధితున్ని తిరిగి బ్లాక్ మెయిల్ చేయడంతో ఫిర్యాదు చేయడం జరిగింది.
-పట్టణంలోని ఒక మహిళకు ఇంస్టాగ్రామ్ లో దుస్తులను ఖరీదు చేస్తే తిరిగి ఇచ్చే క్రమంలో, నకిలీ కస్టమర్ కేర్ ద్వారా 5000 రూపాయలను మోసపోవడం జరిగింది.
-మావల మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ హెల్త్ పాలసీ పేరుతో పదివేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించడం జరిగింది.
ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు వీటి పట్ల అప్రమత్తతతో వ్యవహరిస్తూ సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ముందే విలీనం తరువాతే'యూనియన్ ఎన్నికలు


T.G.S R.T.C
TELANGANA JATHIYA MAZDOOR UNION
Regd. No. 68/2017
# 1-9-1113/27/1/4, VST Main Road, Dayanand Nagar, Vidyanagar, Hyderabad.
E-mail: tsrtctjmu68/2017@gmail.com

D.V.KRISHNA RAO (D.V.K. Rao)
President
Cell: 7382806379 / 8247657735

K. HANUMANTHU MUDIRAJ
General Secretary
Cell: 7382838350, 9441428189

తేది:02-05-2026

శ్రీయుత గౌరవనీయులైన...
మేనేజింగ్ డైరెక్టర్,
TGS RTC, ముషీరాబాద్,
హైదరాబాద్ గారికి.

ఆర్యా!
విషయం: ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయుట గురించి.

తమకు మనవి చేయునది ఏమనగా గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో అన్ని యూనియన్ల ప్రతినిధుల సమావేశంలో తేది:01-05-2026, శుక్రవారం రోజు మాట్లాడుతూ ముందుగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలా? యూనియన్ ఎన్నికలు పెట్టాలా? అని అన్ని యూనియన్ల ప్రతినిధుల సమావేశంలో మీమీ అభిప్రాయాలు తెలియచేయాలని తెలిపిన సందర్భంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (TJMU) ఏకగ్రీవంగా తీర్మానించనైనది. అందువలన మొదటగా తెలంగాణ ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయు తేదీ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రకటించాలని కోరుచున్నాము.
ప్రభుత్వంలో ఆర్టీసి ఉద్యోగులు విలీనం అయిన తరువాత ప్రభుత్వ ఉద్యోగుల యూనియన్లు ఎలా ఉన్నాయో అదే విధానాన్ని ఆర్టీసి లో కొనసాగించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ధన్యవాదములతో..
ఇట్లు
తమ విధేయులు

(డి.వి.కె.రావు)
రాష్ట్ర అధ్యక్షులు
TJMU, TGS RTC

(కావలి హనుమంతు ముదిరాజ్)
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
TJMU, TGS RTC

**-సీఎం రేవంత్ రెడ్డిని కోరిన టీజేఎంయూ-బస్ భవన్ లో ఎండీ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేత**

**జర్నలిస్ట్ డైరీ పరిగి మే 2**
రాష్ట్రంలోని 38 వేల మంది ఆర్టీసీ కార్మికుల చిరకాల వాంఛ అయిన ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం' ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, ఇందుకోసం ముందుగా అపాయింటెడ్ డేట్



ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రస్తుతం యూనియన్ ఎన్నికల కంటే విలీనమే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. శనివారం బస్ భవన్ లో టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు డీవీకే రావు లతో కలిసి సంస్థ ఎండీ నాగిరెడ్డిని కలిసి ఈ మేరకు అధికారికంగా మెమోరాండం అందజేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో అన్ని కార్మిక యూనియన్లతో సమావేశమైన సంగతి తెలిసిందే. "ముందు విలీనం కావాలా లేక యూనియన్ ఎన్నికలు కావాలా" అని సీఎం కోరగా.. టీజేఎంయూ ఒక్కరోజు వ్యవధిలోనే స్పందించి కార్మికుల పక్షాన నిలిచింది. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ:కార్మికుల కుటుంబాల భవిష్యత్తు దృష్ట్యా టీజేఎంయూ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. ఎన్నికల కంటే ముందుగా విలీన ప్రక్రియను పూర్తి చేసి అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని సీఎంను కోరం ఖఅఓ??విలీనం పూర్తయ్యాక, ఇతర ప్రభుత్వ శాఖల్లో యూనియన్లు ఎలా కొనసాగుతాయో, ఆర్టీసీలో కూడా అలాగే కొనసాగేలా చూడాలి. అనీ తెలిపామని వివరించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేందర్, సిటీ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు, నాయకులు మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనపై చెన్నూరులో సమీక్ష

**99 రోజుల ప్రగతి ప్రణాళికపై నియోజకవర్గ స్థాయి సమావేశం**




**మంచిర్యాల జిల్లా జర్నలిస్ట్ డైరీ, మే 2,**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం చెన్నూరు పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్, ఆస్నాద్ రోడ్ నందు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, జైపూర్ మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. లి ఎంపీవో బాపు రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని వివరించారు. క్షేత్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ప్రగతి ప్రణాళిక అమలు, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలాల అన్ని శాఖల అధికారులతో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, మే 02 (జర్నలిస్ట్ డైరీ) :**
పదవ తరగతి 2026 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 500 పై చిలుకు మార్కులతో విజయ దంకాం మ్రోగించిన జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ షాద్నగర్ 11మంది విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు అభినందించారు.. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల షాద్నగర్ నందు జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను శాలువాలు మరియు ప్రతి విద్యార్థికి రెండు వేల రూపాయల నగదు బహుమతిని ఇచ్చి సత్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ఇంటిలో పుట్టి తల్లిదండ్రులు చదువుకోనటువంటి వారి బిడ్డలైన మీరు ఇంత గొప్ప విజయాన్ని సాధించడం ఆనందదాయకం, ఇదే స్ఫూర్తితో మున్ముందు జీవితంలో మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని , భవిష్యత్తులో మీరు అనుకున్న విజయాలు సాధించాలని, గొప్పగా స్థిరపడాలని తగు సూచనలను ఇచ్చారు.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధను కొనియాడారు..
కార్యక్రమనిర్వాహకులు శ్రీమతి పద్మ నళిని జిహెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం కృషిని అభినందించారు.

## కీసరగుట్టలో రెడ్డి భవన నిర్మాణానికి విరాళం...



**నాగారం, మే 2:-(జర్నలిస్ట్ డైరీ)**
ప్రసిద్ధ దైవక్షేత్రం కీసరగుట్టలో రెడ్డి భవన నిర్మాణం కొరకు ఉమ్మడి కీసర మండల మాజీ జెడ్పిటిసి ముప్పురామిరెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళంగా శనివారం నిర్మాణ కమిటీకి అందజేసారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసరగుట్ట రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు రామిడి ప్రభాకర్ రెడ్డి, భూదాత గుర్రం మల్లారెడ్డి, పన్నాల బాల్ రెడ్డి, నల్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో 4.28కోట్ల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ....



**నాగారం, మే 2 :-(జర్నలిస్ట్ డైరీ)**
కీసరలోని కెబిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు. 384 లబ్ధిదారులకు గాను రూ. 4 కోట్ల 28 లక్షల విలువైన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసారు. ఈ చెక్కులను మేడిపల్లి, మేడ్చల్, కీసర, ఘటకేసర్, శామీర్ పేట, కాప్రా, మూడు చింతపల్లి మండలాల లబ్ధిదారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సమ్మర్ క్యాంపులతో ఎన్నో లాభాలు

**- ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి**




**నాగారం, మే 2:-(జర్నలిస్ట్ డైరీ)**
చిన్నారులకు సమ్మర్ క్యాంపులతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులతో విజ్ఞానం, వినోదం, వికాసం వంటివి పొందవచ్చున్నారు. ఉప్పల్‌లోని బెయోర్షబా ఏజీ చర్చిలో సీబీసీ సమ్మర్ క్యాంపును శనివారం ముఖ్యఅతిథిగా రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంపులోని చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. క్యాంపులతో కొత్త నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఇదే కాకుండా సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, స్వతంత్రత కూడా పెరుగుతుందన్నారు. వీటన్నింటికంటే అతి ప్రధానంగా స్క్రీన్ టైం కూడా తగ్గుతుందన్నారు. అంటే ఇళ్లల్లో టీవీలకు, సెల్‌ఫోన్లకు కూడా దూరంగా ఉండటంతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన చిన్నారులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సల్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.


## ఆకట్టుకుంటున్న 'సతీ లీలావతి' ట్రైలర్

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. చాలా కాలం తర్వాత లావణ్య లీడ్ రోల్‌లో కనిపిస్తున్న ఈ చిత్రానికి 'భీమిలీ కబడ్డీ జట్టు', 'హమీ' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వం వహించారు. 'శాకుంతలం' ఫేమ్ మలయాళ నటుడు దేవ్ మోహన్ ఇందులో హీరోగా నటించగా, భార్యాభర్తల మధ్య జరిగే సరదా గొడవలు, ఎమోషన్స్‌ను మేళవించి ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా దీనిని తెరకెక్కించారు. ఈ సినిమాను మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సీనియర్ నరేష్, సప్తగిరి, వీటీవీ గణేష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించారు.




## జూన్ 26న లెనిన్ విడుదల

'ఏజెంట్'వంటి డిజాస్టర్ తర్వాత 'లెనిన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు అఖిల్ అక్కినేని. ఇటీవల ఈ చిత్రం గురించి కింగ్ నాగార్జున పాజిటివ్‌గా స్పందించడంతో.. అక్కినేని అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఇది అఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రమవుతుందని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. అయితే లెనిన్ సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ఇప్పుడు తెరపడింది. లెనిన్ వాయిదా పడుతుందనే వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా పరిస్థితులు అనుకూలించాయి. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాను జూన్ 4న విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో ఎలాంటి పోటీ లేకుండా జూన్ 26న 'లెనిన్' సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు మార్గం సుగమమైంది. ఇతర పెద్ద సినిమాల పోటీ లేకపోవడం లెనిన్‌కు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.






## హాట్ లుక్స్‌తో ఫిదా చేస్తున్న శ్రద్ధాదాస్






## అందుకే నాకు పెద్దగా ఆఫర్స్ రాలేదు..


### షాకింగ్ విషయం చెప్పిన హీరోయిన్ సదా

నటి సదా తన ఇన్నేళ్ల ఏళ్ల సినీ ప్రయాణం, వ్యక్తిగత జీవితం,అలాగే చిత్ర పరిశ్రమలో ఎదురైన సవాళ్ళ గురించి ఒక ఇంటర్వ్యూలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తన కెరీర్‌లో జయం, అపరిచితుడు, అన్నదమ్ములు వంటి అనేక విజయవంతమైన చిత్రాలలో నటించినప్పటికీ, తన ప్రతిభకు తగిన గుర్తింపు లభించలేదని అభిమానులు భావించడంపై ఆమె స్పందించారు. ఈ ప్రశ్న తనను కూడా తరచుగా వేధిస్తుందని, దీనికి సమాధానం దొరకలేదని, కొన్ని విషయాలు మన నియంత్రణకు అతీతంగా ఉంటాయని సదా అన్నారు.జయం వంటి భారీ విజయం తర్వాత కూడా ఆఫర్లు రావడంలో జాప్యం జరిగిందని ఆమె గుర్తు చేసుకున్నారు. ముంబైలో నివసించడం, పరిశ్రమలో గాడ్‌ఫాదర్ లేకపోవడం, అప్పట్లో సోషల్ మీడియా అందుబాటులో లేకపోవడం వంటివి దీనికి కారణాలని సదా చెప్పుకొచ్చింది. జయం తనకు చాలా పెద్ద అదృష్టమని, దర్శకుడు తేజ తనను చిత్ర పరిశ్రమకు పరిచయం చేయడం గొప్ప విషయమని ఆమె పేర్కొన్నారు.అయితే, సినిమా నేపథ్యంలో లేని కారణంగా, నటన వృత్తి ఎంతవరకు నిలబడుతుందో అనే అనుమానంతో జయం తర్వాత తాను తిరిగి తన ఐటీ చదువును కొనసాగించానని సదా తెలిపారు. కొన్ని నెలలు విరామం తీసుకొని చదువుపై దృష్టి సారించానని, నటన ఒక్కటే ఆధారపడదగినది కాదని అప్పట్లో భావించానని చెప్పారు. జయం, అపరిచితుడు చిత్రాలు ఎంత పెద్ద విజయాలు సాధించాయో అప్పట్లో తనకు పూర్తిగా తెలియదని, ఇప్పుడు ఆ గొప్పదనం అర్థమవుతోందని అన్నారు.డాన్స్ షోలో మూడు సంవత్సరాలు జడ్జిగా వ్యవహరించిన తర్వాత, పునరావృతం అనిపించడంతో విరామం తీసుకున్నానని, ప్రస్తుతం తాను తిరిగి ఎప్పుడు వస్తానో చెప్పలేనని అన్నారు. ఇటీవల రా రా అను పాటను నితిన్ సినిమాలో రీమేక్ చేయడంపై సదా స్పందించారు. ఆ పాట రీమేక్ చాలా బాగుందని, మంచి ఫ్లేవర్ ఇచ్చారని ప్రశంసించారు. అయితే, ఆ పాట కోసం తనను సంప్రదించారని వచ్చిన వార్తలను ఖండించారు. తనను ఎవరూ సంప్రదించలేదని తెలిపారు. చాలా ప్రాజెక్టులు తన వరకు రాకుండా మధ్యలోనే ఆగిపోవడం తనకు ఆశ్చర్యం కలిగిస్తుందని, తన నెంబర్ చాలా మందికి అందుబాటులో ఉన్నప్పటికీ ఇలా జరుగుతుందని ఆమె అన్నారు. రెండు మూడు సంవత్సరాలు సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, తిరిగి వచ్చినప్పుడు ప్రేక్షకులు తనను అదే ప్రేమతో ఆదరిస్తున్నారని సదా సంతోషం వ్యక్తం చేశారు. జయం చిత్రం ఇచ్చిన గుర్తింపు, ఆ చిత్రంలోని వెళ్ళవయ్యా వెళ్ళు డైలాగ్ పట్ల ప్రేక్షకుల అభిమానం తనకు ఎంతో ప్రత్యేకమైనవని ఆమె స్పష్టం చేశారు.

## ఆకట్టుకుంటున్న 'సింగ్ గీతం' టీజర్!

భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898-ఏడీ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.తెలంగాణ టూరిజం ప్యాకేజీలు

## తుంబాడ్-2'లో అలియా?



జానపద హారర్ జోనర్‌లో రూపొందిన 'తుంబాడ్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద కూడా ఘన విజయం సాధించింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌ను రూపొందిస్తున్నారు. సోహుమ్‌షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి ఆదేశ్ ప్రసాద్ దర్శకుడు. శాపగ్రస్త దేవత హస్తార్ చుట్టూ అల్లుకున్న పురాణగాథ నేపథ్యంలో సీక్వెల్ కథ సాగుతుందని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అగ్ర కథానాయిక అలియాభట్ కీలకమైన అతిథి పాత్రలో నటించనుందని తెలిసింది. తొలి భాగానికి లభించిన ఆదరణతో పాటు సీక్వెల్‌పై నెలకొన్న అంచనాలను దృష్టిలో పెట్టుకొని అలియాభట్ ఈ సినిమాలో భాగం కావడానికి అంగీకరించిందని బాలీవుడ్ టాక్. ఆమె పాత్ర నిడివి తక్కువే అయినా.. కథాగమనంలో ప్రభావవంతంగా ఉంటుందని చెబుతున్నారు. డిసెంబర్ 3న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465